క్లుప్తంగా

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

ఆలేరు: పట్టణంలోని అన్ని వార్డుల్లో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ‘స్వచ్ఛతా హీ సేవ–2025’ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 2 వరకు సదస్సు నిర్వహిస్తామన్నారు. కమిషనర్ మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొనవచ్చని కోరారు. మున్సిపల్ మేనేజర్ జగన్‌మోహన్, బిల్ కలెక్టర్‌లు, ఆర్పీలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషిచేద్దాం

ఆత్మకూరు(ఎం): పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరం కృషిచేద్దామని ఎంపీడీఓ జె.రాములు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛతా–హీ–సేవా–2025 కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రమదానం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్‌రెడ్డి, ఏపీఓ బి.రమేష్, టీఏలు దంతూరి శ్రీశైలం, నిర్మల, పంచాయతీ కార్యదర్శి అంబోజు శేఖర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఆలేరు: ఆలేరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో బుధవారం స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలు, చిన్నారులకు రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, గైనిక్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్నరాథోడ్ మాట్లాడుతూ మహిళలు రోజూ పౌష్టికాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం మహిళలు, చిన్నారులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీహెచ్‌సీ వైద్యులు,సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు స్వస్తి నారీ–స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి పావని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.స్వప్న, అజిమా భేగం, సృజన పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు



చౌటుప్పల్ : విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న విశ్వకర్మ మనుమయ సంఘం ప్రతినిధులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని విశ్వకర్మసంఘ భవనంలో, వడ్రంగి సహకార సంఘ కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, అనంతరం విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కుందారపు కృష్ణాచారి, దేవరకొండ నరసింహ చారి, వడ్లకొండ ఉపేందర్ చారి, కొండపర్తి బాలాచారి, వెల్దుర్తి రఘునందన్ ఉన్నారు.

భువనగిరి : పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, యాదిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, వైజయంతి, కోటేష్, సుర్వి శ్రీనివాస్, మాయ .దశరథ, రత్నపురం బలరాం, డీఎల్‌ఎన్ గౌడ్, నరసింహరావు, అప్జల్, రామకృష్ణ, ఊదరి లక్ష్మి, మల్లీకా తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం చౌటుప్పల్‌లో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతీయ రహదారి మీదుగా సంఘం కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు పంతంగి మదనాచారి, శానగొండ రాజుచారి, పగిడోజు శశిభూషణ్, పోలోజు సత్యనారాయణ, బొల్లోజు రవికుమార్, దాసోజు భిక్షమాచారి, శ్రీనివాస్, భిక్షమాచారి, నర్సింహాచారి, సంతోష్, మారయ్య, నగేష్ పాల్గొన్నారు.

గోదాం నిర్మాణానికి నిధులు

తుర్కపల్లి: మండల కేంద్రంలో గోదాం నిర్మాణానికి జిల్లా సహకార బ్యాంకు రూ.38,56,500 నిధులు మంజూరు చేసిందని పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం తుర్కపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో 500 టన్నుల సామర్థ్యంల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. రూ.12 లక్షలతో డ్రోన్ కొనుగోలు కోసం కూడా సహకార సంఘం బ్యాంకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, వెంకటేష్, నరసింహ, చంద్రయ్య,రమేష్, జనార్దన్‌రెడ్డి, భాగ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అమరవీరులను స్మరించుకున్నారు.



ఆలేరు : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య తదితరులు



యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో..



వలిగొండ : తహసీల్దార్ కార్యాలయం వద్ద..



రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయం వద్ద..



భువనగిరి : మున్సిపాలిటీ కార్యాలయంలో..



గుండాల : తహసీల్దార్ కార్యాలయంలో..



మోటకొండూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్ కార్యాలయంలో..



మోత్కూరు : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..



ఆలేరురూరల్ : ఆలేరు ఎంపీడీఓ కార్యాలయంపైన..



తుర్కపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



యాదగిరిగుట్ట: యాదగిరికొండ పైన..



ఆలేరు : మార్కెట్ కార్యాయలం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య తదితరులు



రాజాపేట : మండల పరిషత్ కార్యాలయంపైన..



భువనగిరి : బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద..



చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయంలో..



భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్యాలయంపైన..

మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివి



మోహన్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డి

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడేనికి చెందిన నీటిపారుదల శాఖ రిటైర్డ్ అధికారి గూడూరు మోహన్‌రెడ్డి ఈ ప్రాంత రైతులకు చేసిన సేవలు మరువలేనివని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కత్వా శ్రీవేంకటేశ్వర ఎత్తిపోతల పథకం కార్యాలయం వద్ద మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కసుబా శ్రీనివాసరావు, వాకిటి అనంతరెడ్డి, భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, కందాల రామకృష్ణారెడ్డి, గూడూరు శివశౌత్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, బద్దం సంజీవ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, గూడూరు వెంకట్ రెడ్డి, ప్రతాప రెడ్డి, చెరుకు శివయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి సిమెంట్ పంపిణీ

ఆత్మకూరు(ఎం): ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో 50 బస్తాల చొప్పున సిమెంట్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వికలాంగులు రహీంఖాన్‌పేటకు చెందిన గుణగంటి అనసూర్య, రాఘవాపురానికి చెందిన ఎండి ఫరీదా, పారుపల్లికి చెందిన ఏదుల్ల సరితలకు 50 బస్తాల చొప్పున సిమెంట్‌ను అందచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, నాయకులు తండ శ్రీశైలం, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి

భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, రాజాపేట, బీబీనగర్: ప్రధాని నరేంద్రమోదీతోనే దేశం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి, యాదగిరిగుట్టలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా రక్తదానం, అన్నదానం శిబిరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు రత్నపురం బలరాం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, మాదురి, సతీష్, మల్లికార్జున్, సత్యవతి, రమేష్, సీనియర్ నాయకులు పాశం భాస్కర్, నర్ల నర్సింగ్‌రావు, పోతంశెట్టి రవీందర్, యాదిరెడ్డి, అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, యాదగిరిగుట్టలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలో చౌటుప్పల్, లింగోజిగూడెం, రాజాపేటలో రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయులు



భువనగిరి : రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు, యువకులు

శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దూడల భిక్షంగౌడ్, రమనగోని శంకర్, కాయితి రమేష్‌గౌడ్, రమనగోని దీపిక, కైరంకొండ అశోక్, కడారి కల్పన, రాజాపేట మండలం రఘునాథపురంలో కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మేకల రమేష్, బాలమణి, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మెండు భగవాన్‌రెడ్డి, నాయకులు గుజ్జ రామచంద్రం, బూరెల శ్రీను పాల్గొన్నారు. అలాగే బీబీనగర్ ఎయిమ్స్ వద్ద బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, గూడూరు నరోత్తమరెడ్డి, పాశం భాస్కర్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో రావినారాయణరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం నాగిరెడ్డిపల్లి గ్రామంలో రావినారాయణరెడ్డి స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, శివ, ముత్యాలు, అంజిరెడ్డి, లక్ష్మీనరసింహ, సిద్ధిరాజు, భూపాల్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

వలిగొండ : పేదలకు భూములు పంచి ఆత్మగౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం వలిగొండలో వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



భువనగిరి : బొల్లేపల్లిలో రావి నారాయణరెడ్డి విగ్రహానికి నివాళులర్పిసున్న నాయకులు

కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేశం, కూర శ్రీనివాస్, గర్దాసు నరసింహ, గంటేపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,గూడూరు బుచ్చిరెడ్డి,రోండి మల్లేష్,రుద్రపల్లి రామలింగం, భిక్షపతి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుంకిశాల, పులిగిల్ల గ్రామాల్లో నాటి సాయుధ పోరాటంలో అసువులు బాసిన పైళ్ల రామచంద్రారెడ్డి, పద్మారెడ్డి స్మారక స్థూపాల వద్ద నాయకులు నివాళులర్పించారు.

వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణకు విముక్తి

చౌటుప్పల్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభబాయ్ పటేల్‌తోనే తెలంగాణకు విముక్తి లభించిందని బీజేపీ జిల్లా కార్యదర్శి శాగ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రం, లింగోజిగూడెంలో బుధవారం జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బొడ్డు నర్సింహారెడ్డి, గర్ధాసు శ్రీరాములును సత్కరించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రమనగోని దీపిక తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : లింగోజిగూడెంలో తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

భువనగిరి : భువనగిరి మండలం బొల్లేపల్లిలో బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, చీర్కా సురేష్‌రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, నరోత్తంరెడ్డి, వినోద్‌కుమార్, అనిల్‌గౌడ్, వెంకటేశం సిద్దుగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇటీవల మృతిచెందిన చేనేత కార్మికుడు ఈపూరి సత్యనారాయణ కుటుంబానికి బుధవారం గ్రామ మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి రూ.10వేలు, బీఆర్‌ఎస్ నాయకుడు ఎడ్ల నరేందర్‌రెడ్డి రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయంను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్‌రెడ్డి ఇడెం శ్రీనివాస్, గంజి రంగయ్య, అంకెం పాండు, ఈపూరి శంకరయ్యలు ఉన్నారు.

ఫొటో గ్రాఫర్ కుటుంబానికి..

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెల్లంకి గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ కుటుంబానికి రామన్నపేట, చౌటుప్పల మండల ఫొటోగ్రాఫర్లు బుధవారం రూ.39,700ల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎర్రోజు ఎన్నమాచారి, బాషమల్ల సంతోష్, మేడబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

హామీల అమలుపై దృష్టిసారించాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం జన్మదినం సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం, మాజీఎంపీపీ నీల దయాకర్, మార్కెట్ వైస్ చైర్మన్లు బందెల రాములు, కమ్మంపాటి శ్రీనివాస్, మండడి సాగర్‌రెడ్డి, కన్నెబోయిన బలరాం, రవ్వ నర్సింహ, గర్దాసు కర్ణాకర్, రాస వెంకటేశం, సింగనబోయిన దశరథ, ఎడ్ల నరేందర్‌రెడ్డి, పున్న వెంకటేశం కోళ్ల స్వామి, బత్తుల వెంకటేశం, జెట్టి శివ, ఆవుల శ్రీధర్, గంగుల రాఘవరెడ్డి, బండ శ్రీనివాస్‌రెడ్డి, సింగనబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వలిగొండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం వలిగొండలో ఆ పార్టీ కార్యాలయ స్థలంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బోడ సుదర్శన్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలెపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, బొడిగ సుదర్శన్, కట్ల యాదగిరి, మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, బత్తుల భిక్షపతి, యాస జనార్దన్‌రెడ్డి, సలిగంజి కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సత్యం

భువనగిరిటౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా భువనగిరిలో సీపీఐ జిల్లా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయి వెంకటేష్, నాయకులు చింతల మల్లేష్, ముంతాజ్ బేగం, గొరవంతుల శ్రీనివాస్, మడుగుల స్వామి, ముదిగొండ బసవయ్య, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, పిన్నం జగన్, నర్సింహ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: సెప్టెంబర్ 17, ముమ్మాటికి విద్రోహ దినమేనని, సీపీఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బీజాడి కుమార్ అన్నారు. మండలంలోని కాచారంలో బుధవారం తులంగాఫ విద్రోహదినాన్ని నిర్వహించారు.

మోత్కూరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదరరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ముశిపట్ల గ్రామంలో నీర్లకంటి నర్సయ్య, రాజమ్మ స్మారక స్థూపాల వద్ద ఎర్ర జెండాలను ఎగుర వేశారు. కార్యక్రమంలో బుషిపాక నర్సింహ, అన్నెపు వెంకట్, అబ్బాస్‌అలీ, ముత్యాలు, పుల్కరం మల్లేష్ పాల్గొన్నారు.

అలైన్‌మెంట్ మార్చేవరకు ఉద్యమిస్తాం

సంస్థాన్ నారాయణపురం : హెచ్‌ఎండీఏ ప్రకటించిన రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చేవరకు ఉద్యమిస్తామని నిర్వాసిత రైతులు హెచ్చరించారు. అలైన్‌మెంట్ మార్చాలని సంస్థాన్ నారాయణపురం –చౌటుప్పల్ ప్రధాన రహదారిపై మండలంలోని గుడిమల్కాపురం గ్రామం వద్ద భూనిర్వాసితులు రాస్తారోకో నిర్వహించారు. చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు, ఎస్‌ఐ జగన్‌లు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, పల్లె పుష్పరెడ్డి, నెల్లికంటి రాములు, గుంటోజు శ్రీనివాస్‌చారి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దులు, ఐతరాజు రాములు, గాజుల అంజయ్య, దోనూరి నర్సిరెడ్డి, బద్దం మల్లారెడ్డి, ఈదుల అనిల్, నర్సిరెడ్డి, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.



గుడిమల్కాపురంలో రాస్తారోకో చేస్తున్న రైతులు

ముగిసిన ఖోఖో పోటీలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జిల్లాస్థాయి ఖోఖో పోటీలు బుధవారం ముగిశాయి. అండర్–14 బాలుర విభాగంగాలో సంస్థాన్‌నారాయణపురం ప్రథమ, తుర్కపల్లి ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్–14 బాలికల విభాగంలో బొమ్మలరామారం ఫస్ట్, తుర్కపల్లి ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్–17 బాలుర విభాగంలో భువనగిరి ప్రథమ, బొమ్మలరామారం ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. అండర్–17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి బొమ్మలరామారం, ద్వితీయ బహుమతి తుర్కపల్లి జట్లు సాధించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉమ్మడిజిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కందడి దశరథరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి మల్లేష్‌గౌడ్ తెలిపారు. క్రీడాకారులకు దాత అనంతుల ఉమారెడ్డి, ఎంతఊట కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ఎస్‌ఐ అశోక్ బహుమతులు ప్రదానం చేశారు.

గత పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పారు

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : అమరులను విస్మరించిన గత పాలకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు పెద్ద చెరువు వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి కాంస్య విగ్రహం ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీకాంతాచారి తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం కవిత, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

పిల్లల అవసరాలను గుర్తించాలి

అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో ఉన్న బలహీనతలు, ప్రత్యేక అవసరాలను గుర్తిస్తే దానికి తగిన చికిత్స అందించడం ద్వారా భావిభారత పౌరులుగా మారుతారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.